

సాహసం అనేది లేకుండా .. మనిషి ఇంక ఏ ఇతర సద్గుణాలనీ అచరణలోకి తెచ్చుకోలేడు

- ఇందిరా గాంధీ

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

## పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 77 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (16-01-2022) | పేజీలు : 8

# కరోనా తీవ్రతరమవుతోంది.. అప్రమత్తత అవశ్యం..

**- జనసేన అధినేత పవన్ కళ్యాణ్**

**హైదరాబాద్, (జనస్వరం) :** దేశంలో కరోనా వ్యాప్తి తీవ్రమవుతున్న తరుణంలో యావత్ ప్రజానీకం అప్రమత్తమవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. కరోనా బారిన పడుతున్న సంఖ్య దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న సమాచారం మీడియా ద్వారా మనం చూస్తూనే ఉన్నామని, దేశంలో ఆదివారం ఒక్క రోజే లక్ష 80 వేల మందికి కరోనా సోకినట్లు గణాంకాలు తెలుపుతున్నాయన్నారు. అంతకు ముందు రోజు ఆ సంఖ్య లక్ష 59 వేలుగా ఉందంటే మహమ్మారి వేగంగా విస్తరిస్తోందని అందరూ గమనించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 12వందలకు పైగా, తెలంగాణలో 15 వందలకు పైగా కేసులు నమోదయ్యాయని, చూస్తుండగానే కరోనా సోకిన వారు మన చుట్టూ పెరుగుతున్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం కరోనా యాక్టీవ్ కేసులు 7.23 లక్షలు ఉన్నాయని కేంద్ర ఆరోగ్య శాఖ చెప్పిన క్రమంలో మనమందరం అప్రమత్తంగా ఉండి ఈ మహమ్మారిని తరిమికొట్టాలన్నారు. వైద్య నిపుణులు సూచనలు అందరూ అనుసరించాలని కోరారు. భౌతిక దూరాన్ని పాటించడంతో పాటు ఇతరులతో మాట్లాడేటప్పుడు లేదా




ఇంటి నుంచి బయటకు వెళ్ళవలసి వచ్చి నప్పుడు తప్పనిసరిగా మాస్క్ ధరించాలన్నారు. విందులు, సమావేశాలు వంటి వాటిని కొన్నాళ్ల పాటు వాయిదా వేసుకోవడం ఉత్తమని పేర్కొన్నారు. రాబోయే సంక్రాంతిని కూడా కుటుంబ సభ్యులతో మాత్రమే జరుపుకోడానికి ప్రయత్నించాలని కోరారు. తప్పనిసరిగా టీకా వేయించుకోండి. తరచూ చేతులు శుభ్రం చేసుకోవడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఇటువంటి చిన్న చిన్న జాగ్రత్తలతో కరోనా ఉధృతాన్ని కొంతవరకు తగ్గించుకోగలమని తెలియజేశారు. ముఖ్యంగా జన సైనికులు, వారి కుటుంబ సభ్యులు క్షేమంగా ఉండాలని విన్నపించారు.

అలాగే కరోనాతో ఆపదలో ఉన్నవారిని ఎప్పటిలాగే ఆదుకోవాలన్నారు.

ఈ క్రమంలో మీరు సైతం అత్య ంత జాగ్రత్తలు పాటించాలని. కరోనా సెకండ్ వేవ్ లో మందులు, ఆక్సిజన్ దొరకక ప్రజలు అల్లాడి పోయారని, ఎందరినో ఆ సమయంలో మనం కోల్పోయామని, ఈసారి అటువంటి పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవలసిందిగా తెలుగు రాష్ట్రాల లోని ప్రభుత్వా లను కోరారు. ప్రభుత్వాలు తక్షణమే అప్రమత్తం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా జనస్వరం క్యాలెండర్ ఆవిష్కరణ

- జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ చేతుల మీదుగా ఆవిష్కరణ
- పాల్గొన్న విజయవాడ నగర 47వ డివిజన్ అధ్యక్షుడు గౌరీ శంకర్, 52వ డివిజన్ అధ్యక్షుడు కనకరావు, జనసైనికులు



**విజయవాడ, (జనస్వరం) :** జనస్వరం క్యాలెండర్‌ను జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ చేతుల మీదుగా వారి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనస్వరం పత్రిక ద్వారా ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని, అందులో వారు వారి వంతు కృషిగా ముందుకు సాగాలన్నారు. బెజవాడ కనకదుర్గమ్మ ఆశీస్సులు పత్రికపై సంపూర్ణంగా ఉండాలన్నారు. అదేవిధంగా జనస్వరం పాఠకులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ప్రజలందరికీ సమాచారం అందించే విధంగా చాలా వేగంగా ప్రజలందరికీ సమాచారం అందించే విధంగా కృషి చేయాలన్నారు. క్యాలెండర్ డిజైన్‌లో పార్టీ సిద్ధాంతాలు, పార్టీ చేపట్టిన కార్యక్రమాలు, పార్టీ అధ్యక్షులు

మిగతా 2లో..

## ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- దళితుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు
- సర్పంచ్ కు న్యాయం చేయాలి
- వల్లూరు గ్రామస్తులు ఆందోళన



కపీలేశ్వపురం (జనస్వరం) : తూర్పుగోదావరి జిల్లా వల్లూరులో పింఛన్లు పంపిణీ సమయంలో జనసేనపార్టీ సర్పంచ్ దాసి మీనా కుమారి గారిని దళిత మహిళ అని చూడకుండా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, అనుచరులు దుర్భాషలాడి, దాడికి పాల్పడ్డారని

మిగతా 3లో..

ఏఐవైఎఫ్ అధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమవేశం 4 లో
డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టాలి 5 లో
ప్రజలంతా కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి 6 లో
వైసీపీ ప్రభుత్వంలో అల్లాడుతున్న పేద, సామాన్య కుటుంబాలు 7 లో

## ఎడ్యుకేషన్ ట్రస్టు సేవలు ఎంతో ఉపయోగకరం

**జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పాతిన వెంకట మహేష్**



3

## ప్రజలకు టిట్కో ఇల్లులు ఇస్తామన్న హామీని నెరవేర్చాలి?

**జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి**

**విజయనగరం, (జనస్వరం) :** విజయనగరం జిల్లాలో పూర్తయిన టిట్కో ఇల్లులు లబ్ధిదారులకు వీలైనంత త్వరగా ఇవ్వాలని జనసేన పార్టీ నాయకురాలు పాలవలస యశస్వి డిమాండ్ చేసారు. ఈ విషయమై జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కలక్టరేట్ ముందు, కోవిడ్ నిబంధనలతో

మిగతా 3లో..



# మట్టి మనిషినండి నేను.. నా గోడు వినరండీ..

## ఎడిటోరియల్



ఎందరో మహానుభావులు.. అందరికీ వందనాలు.. వంద అణాలు కూడా కూడబెట్టుకోలేని నా రైతన్నకు శతకోటి వందనాలు... ప్రభువులు ప్రభుత్వాలు మారతాయి. నా రైతు బ్రతుకు మారదు. తన కాళ్ళకు పగుళ్ళైతే ఇసుమంతైనా పట్టించుకోని ఆ మట్టిమనిషి తన భూమిలో ఏర్పడిన పగుళ్ళకు గుండె బద్దలై ఆకాశం వైపు చూస్తాడు. తన ఒంట్లో పుండు పుడితే రవ్వంతైనా ఖాతరు చేయని గట్టిమనిషి. తన పంటకు పురుగు పడితే విలవిలలాడిపోతాడు. అంతకన్నా ఏం చేస్తాడు..అప్పు చేసి కొన్న విత్తనాలు నకిలీ, కడుపు మాడ్చి కొన్న పురుగుమందు నకిలీ, సర్కారు వారిచ్చే ఎరువు నకిలీ. ఈ నకిలీ జీవితాలలో తాను బ్రతకలేకున్నాడు.. ఎందుకంటే తాను బ్రతకనేర్చిన వాడు కానే కాడు. నలుగురికి వండిన కూడేసేవాడే గానీ, డబ్బును కూడేసేవాడు కాదయ్యా మన రైతన్న. కుటుంబ పోషణ తలకు మించిన భారమని తెలిసి, రెక్కాడితే గానీ డొక్కాడదని తెలిసి, రోజూ కాయ కష్టం లోనే తన సుఖాన్ని వెతుక్కునే మన రైతు. తన భారాన్ని కుటుంబానికి కనబడనీయకుండా తన చిరునవ్వులతో కప్పేస్తాడు. తన శరీరంపై ఏర్పడ్డ గాయాలను మట్టితో కప్పేస్తాడు. సేదతీరే సమయం లేనివాడు రైతన్న. పట్టి మంచం ఎరుగడు, మట్టే తన మంచం, పచ్చగడ్డే పట్టుపరుపు.. పంటచేలో వచ్చే శబ్దాలే తనకి జోలపాట.. తనకంటూ కోరికలేమున్నాయని, మేడలు మిద్దెలు కట్టాలనుకుండా? కార్లు విమానాల్లో తిరగాలనుకుంటాడా?? సమయానికి ఆకాశం వరుణించి, భూమాత కరుణించాలని కోరుకుంటాడు.. తన చేనుకిచ్చే విలువ తన మేనుకివ్వడు. ఎందరమో గొప్పవాళ్ళమయ్యాం. అందులో మన రైతన్నలు ఎందరున్నారు?? చిన్ననాటి నుండి కష్టపడి పైకొచ్చి స్థిరపడ్డవాళ్ళందరూ ఒక్కసారి ఆలోచించండి? రైతన్నకు ఆ స్థిరత్వం ఏనాటికైనా దక్కుతుందా?? రైతును ఈ శాశ్వత అస్థిరత్వం నుండి కాపాడేదెవరు? పల్లెటూళ్ళే పట్టుకొమ్మలు, రైతే వెన్నెముక.. ఈ నినాదం వచ్చాక ఎన్ని పల్లెలు పట్నాలయ్యాయో, ఎందరు రైతుల వెన్నెముకలు విరిగాయో? రైతే రాజు అని నా దేశం చాటి చెప్పింది.. కానీ, ఆ రాజు నిజానికి దాసుడు.. ఔను మన రైతన్న దాసుడు.. ప్రభుత్వ పెద్దల ఒత్తిళ్ళకు దాసుకు దళారీల దోపిడీలను చెప్పుకోలేని బలహీనుడు.. ఒకవేళ పెదవి విప్పినా కడుపక్రే చురకపడుతుంది..

పంట పండించడం ఒక కళ. కానీ తాను ఇది నా బాధ్యత అనుకుని చెయ్యడు. ఇది నా కర్తవ్యం అనుకుంటాడు. దళారీలు రైతన్నల దగ్గర బేరాలు పెడతారు, వారి చెప్పిన రేటుకు పంటను అమ్మకానికి ఇవ్వడం కుదరదు అని చెప్తే తన సరుకును కొనకుండా బయటే ఉంచేయడమో లేక వచ్చే ఏడు పంట కొనకపోవడమో చేస్తారు..తాత మరి కాస్త బెల్లం చందంగా మొత్తం తీస్కుని మాకేం తెలుసు.. ఇంకా మేము కాబట్టి మీకు సహాయంగా ఉన్నాయ అని అంటారు.. ప్రభుత్వాలు రైతులకిచ్చే మాటలు నీటి మీద రాతలు ఔతున్నాయి. నల్లనయ్య మన్ను తిన్నాక నోరు తెరవగా ఈ బ్రహ్మాండమంతా కనబడుతుంది. నిజానికి చిన్నికృష్ణుడు మట్టిలోనే సర్వం ఉందని చెప్పదలచాడేమో. అలాంటి మట్టిని నమ్ముకున్న రైతన్నకు మిగిలింది మట్టేనా? విదేశీ వ్యాపారులు కూడా మన దేశంలో ఎన్నో వ్యాపారాలు చేసి ధనవంతులయ్యారు.. ఇక్కడున్న మన రైతన్న ఇంకా రోజు ఎలా గడుస్తుందా అని ఆలోచిస్తున్నాడు. మన తిండిని పండించే రైతన్న ఏనాడైనా మూడుపూటలా తినగలుగుతున్నాడా? స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళైనా ఈ మట్టిననిషిని పట్టించుకున్నదెవరు?

తనకంటూ తగు సమయాన్ని కేటాయించుకోలేని దురదృష్టవంతుడు రైతన్న.. నిత్యమూ ఎండలో ఎండినా, వానలో తడిసినా తన పాదాలకు ముళ్ళు ఎన్ని గుచ్చుకున్నా, కోత కోసేటపుడు చేతులకు ఎన్ని గాయాలైనా, ఇవన్నీ తనకు చాలా చిన్నవి. ఎందుకంటే తను పంట అనే తపస్సు చేస్తున్న యోగి పుంగవుడు. ఈ మట్టిమనిషి విలాసాల కులాసాలు ఎరుగడు. కళాశాలకు వెళ్ళిన వాడు కాదు. చదువు రాదని తనని తాను తిట్టుకుంటాడు. తన బిడ్డలకైనా చదువులు అబ్బాలని తాపత్రయ పడే మనిషి..

పొలాల నన్నీ, హలాల దున్నీ, ఇలాతలంలో హేమం పిండగ, జగానికంతా సౌఖ్యం నిండగ అని మహానుభావుడు శ్రీశ్రీ గారు చెప్పిన కవితలను గొప్పగా చెప్పుకోవడమే గానీ, ఈ ధరిత్రిని పాదాలతో తాకి చాలా ఏళ్ళైంది.. మట్టి పాదానికి తాకితే అదేదో పాపమన్నట్టుగా, మట్టికి మన పాదానికి ఉన్న బంధాన్ని చెప్పులు ఏనాడో కప్పేశాయి.. అప్పుడే పుట్టిన శిశువు పాదాలను తల్లి ముద్దాడినట్టు, తన పాదాలను నిత్యం ముద్దాడుతుంది ఈ పుడమి తల్లి అని రైతన్నలు చెప్తారు. మనిషి నక్షత్ర మండలాలకు ప్రయాణం చేస్తున్నాడు, చంద్రమండలంలో భూములు ఇప్పుడే కొంటున్నాడు. కానీ, తాను నిలబడ్డ ప్రాంతంలో ఒకప్పుడు పంట సిరులు పండాయని, అది ఓ రైతన్న రెక్కల కష్టమని తెలుసుకోలేకపోతున్నాడు..

అయ్యా తాను అలా లేకపోతే మీ కడుపు నిండదని తెలుసుకోండి. నాటి మోతుబరుల దగ్గర నుంచి నేటి దళారుల వరకు ప్రతి ఒక్కరూ రైతు కష్టం మీద పైకొచ్చినవారే. అందుకే మన దేశంలో వైద్యుల పిల్లలు వైద్యులు, ఏ అర్హతా లేకపోయినా నాయకుల పిల్లలునాయకులు అవ్వాలనుకుంటున్నారు గానీ, రైతు బిడ్డలు రైతులుగా మారాలనుకోవడం లేదు. ఇందుకు చాలా కారణాలున్నాయి. వాటిని అధిగమించాలి రైతు అంటే చాల మందికి చులకన, వ్యవసాయం చేస్తున్నానంటే ఏ పనీ చేయడు అనే ముద్ర పడుతుందేమో అన్న భావన నేటి సమాజంలో బలంగా ఉంది. ఆ భావాన్ని సమూలంగా నాశనం చేయాలి. వర్షాధార పంటలకు సరైన సమయంలో నీరందదు అనుకుంటారు. ప్రతి అర్హత గల రైతుకు మోటారు వేయిస్తామని ప్రభుత్వాలు చెప్తున్నాయి. అవి తప్ప అన్యమైనవి ప్రచారం చేస్తున్నాయి. రైతులకు అవగాహన సదస్సులు ఏర్పరచి, వారిలో ధైర్యాన్ని చైతన్యాన్ని తీసుకురావాలి.

వ్యవసాయం మన పెద్ద చదువులలో పాఠ్యాంశాలుగా ఉన్నాయని ఎందరికి తెలుసు..రైతు బిడ్డలను ఈ దిశగా నడిపే ప్రయత్నం చేయాలి. రైతుగా బతకడం ఒక అదృష్టమని జనసేనాని పవన్ కళ్యాణ్ వంటి నాయకులు పాలేకర్ విధానాలను తెలుగు నేలకు పరిచయం చేసారు. ఆయన రైతుగా ఉంటూ ఎందరికో ఆదర్శంగా నిలిచారు. జైకిసాన్ అంటూ ఎలుగెత్తారు. ఈ తరం యువత అపోహలను వీడి వ్యవసాయానికి గట్టి పునాది వేయాలి. మట్టి మనిషే గట్టి మనిషి అని నిరూపించాలి. మహాభారతంలో బలరాముని ఆయుధం నాగలి గా చెప్పబడింది. ద్వాపరయుగంలో స్వయంగా వ్యవసాయం చేయడం గొప్ప పనిగా భావించేవారు. యుగాలు మారినా భారతదేశంలో భూమాత పంట సిరులు కురిపించింది. పుట్టిన నాటి నుండి కడుపు నింపుకోవడమే గానీ దాచుకోవడం తెలియని అమాయకుడు మన రైతన్న.

లాక్ డౌన్ సమయంలో ఇంచుమించుగా అందరూ "వర్క్ ఫ్రమ్ హోమ్" అని ఇంట వద్ద ఉంటూనే జాగ్రత్తగా సంపాదించుకున్నారు. వ్యాపారస్తులందరూ ఆన్ లైన్ బాట పట్టారు.సంపాదనా మార్గం పసిగట్టారు. మరి మన రైతన్నకు ఏదీ వర్క్ ఫ్రమ్ హోం. తను భూమికి పోకుంటే తనపైన అలుగుతుంది. అలుపన్నది లేకుండా కష్టపడితేనే పెట్టిన పెట్టుబడి కన్నా కొంతైనా లాభం ఉండేది. గుడికి వెళ్ళిన ఎవరైనా దేవుడా రైతు బాగుండాలి, అతనికి పంటలు బాగా పండాలి, వర్షాలు సమయానికి కురవాలి అని ఏనాడైనా కోరుకున్నారా? ఒకవేళ లేకపోతే ఇక నుంచి రైతు గురించి కూడా కోరుకోండి. మకుటాలు లేని మహారాజులైన రైతులు బాగుంటేనే దేశం బాగుంటుంది. తనకు చదువు లేకపోవచ్చు, కానీ తనకు చేతిలో మంచి విద్య ఉంది. బీడు భూమిలో కూడా బంగారం పండించేంత విద్య ఉంది. విద్యయే యశస్సు, భోగకరి అని ఓ మహాకవి అన్నాడు. ఆ విషయంలో రైతుకు యశస్సూ లేదు, భోగవిలాసాలకు సమయమూ లేదు. తెలంగాణ గడ్డపై గద్దరన్న, అందెశ్రీ, సిక్కోలు సింగడు వంగపండు వంటి వారు రైతుల గూర్చి వారి సాహిత్యం ద్వారా ప్రజల్లో చైతన్యం కొంత చైతన్యం తీసుకొచ్చారు. గుహుడిని గుండెల్లో పెట్టుకున్న రాముడిగానో, కుచేలుని వెతలు రూపుమాపిన శ్రీకృష్ణునిగానో వచ్చి రైతుల కష్టాలను తెలగించగలిగితే ఎంత బాగుంటుంది. ఈ కరోనా విపత్తును రైతన్న ఎదుర్కొని, సంపూర్ణ పూర్వ మానవుని గా మారాలని ఆకాంక్షిస్తున్నా.గుడిలో ఏముందీ, బడిలో ఏముందీ అని ఆ రెండిటి గొప్పతనాన్నీ ఓ గేయ రచయిత చక్కని పాటగా మలిచాడు. నారు మడిలో ఏమున్నదీ కూడా తెలుసుకుంటే మన కిరీటంలేని కిసాను రాజుల గురించి కూడా తెలుస్తుంది.

"మకుటం లేని మహారాజైన మన రైతన్న ధరణీ రథమును అధిరోహించి ఈ విశ్వాన్నే ఏలుతున్న నారాయణుడి పదుకుండవ అవతారం"

కుడి నుండి ఎడమకు, ఎడమ నుండి కుడికి ఎటునుండి చదివినా ఒకే అక్షరమాల గల వికటకవి తరహా పద్యం మన రైతన్నలకు అంకితమిస్తున్నా..

**//పైరూ చేలేలనే గమన తపన పతనమగ నేల లేచే రూపై//**
**//నగుమోము కనక నీవే నవ్వినవేనీ, కనకము మోగున??//**
**//నాపయు చేనే గనేవా పండిగడింప వానేగ, నేచేయు పనా??//**
**//దయచేయ దరిచేరి హలమే ధరణీరథ మేల హరిచేరి దయచేయద??//**

**భావము :**

**మొదటి పాదం :** పైరు చేను ఎందుకో నాలో అలజడిని, తపనను పోగొట్టడానికి అన్నట్టు, నేలే పైకి లేచిందా అన్నట్టుగా ఉంది

**రెండవ పాదం :** మా మొహములలో నవ్వు కనిపించటం లేదని నువ్వు నవ్వుతున్నావేమో... కంచు మోగినట్లు కనకము మోగదు కదా

**మూడవ పాదం :** నాపచేనయినా చూచినా, పంట పండి నీకు లాభం చేకూర్చేది వానే కానీ నీవూ నేనూ చేయగలమా

**నాల్గవ పాదం :** నాగలి వచ్చీ రాగానే ఈ భూమిని చీల్చి పంటకు సాయం చేస్తుంది... అది స్వయంగా శ్రీకృష్ణుని చేరి వచ్చింది..

**"రైతును కాపాడుకుందాం,**
**దేశాన్ని కాపాడుకుందాం.."**

జనస్వరం ద్వారా జనసర్వానికి రైతన్న విలువ తెలియజేయాలని నా ఈ చిన్న ప్రయత్నం.

BY
z.సత్యకాలపు కవి
ట్విట్టర్ ఐడి : @Mssatyasai

## ఘనంగా జనస్వరం క్యాలెండర్ ఆవిష్కరణ

(మొదటిపేజీ తరువాయి)

పవన్ కల్యాణ్ చిరు నవ్వుతో ఉన్న డిజైన్ చూపరులను ఆకర్షిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. 47వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ మాట్లాడుతూ జనస్వరం పత్రిక ప్రజల్లోకి బలంగా వెళ్ళాలని, అందుకు కావాల్సిన తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. 52వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు కనక రావు మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేన పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జనస్వరం చేస్తున్న కృషి వెలకట్టలేనిది అని అన్నారు.

అనంతరం మధన్ కుమార్ మాట్లాడుతూ జనస్వరం మీడియా ప్రజా సమస్యపై బలంగా పోరాడాలని కోరారు. జనస్వరం ప్రతినిధి సాయికల్యాణ్ మాట్లాడుతూ క్యాలెండర్ ఆవిష్కరణకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. జనస్వరం అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. అరవింద్, హేము, శ్రీను, చిరంజీవి, పండు, మోహన్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చిన జనసేన నాయకులు పేడాడ రామ్మోహనరావు

**శ్రీకాకుళం, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా రైతు సంఘాలు, అఖిలపక్షం తరుపున రైతుల తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి, దళారుల దోపిడీని అరికట్టి ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్‌ని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆమదాలవలస ఇంఛార్జ్ పేడాడ రామ్మోహనరావు, రైతు సంఘాల జిల్లా నాయకులు బుడితి అప్పలనాయుడు, రాజు, నీలం రాజు, భాస్కర రావు, దుర్గారావు, దనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషన్ ట్రస్టు సేవలు ఎంతో ఉపయోగకరం

**- జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్**

**విజయవాడ, (జనస్వరం) :** నగరాలు ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చిట్టి నగర్‌లోని నగరాల సీతారామస్వామి, మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థాన కమ్యూనిటీ హాల్ లో ఆదివారం జరిగిన విద్యార్థులకు ఉపకార వేతనాలు, వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జ్ పోతిన వెంకట మహేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా లింగిపిల్ల. రామకృష్ణ, కార్యక్రమ పర్యవేక్షకులుగా ప్రముఖ న్యాయవాది పిల్ల.రవి వ్యవహరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ సామాజిక వర్గంలోని పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అందజేస్తున్న ఉపకారవేతనాలు ఎంతగానో దోహదపడుతు ఉన్నత విద్యకు అవకాశం కల్పిస్తున్నారని తెలిపారు. విద్యార్థులందరూ ఉపకార వేతనాలు వినియోగించుకొని ఉన్నత చదువుకొని సమాజానికి, సామాజిక వర్గానికి ఉపయోగపడాలన్నారు. వృద్ధులకు అందజేస్తున్న పెన్షన్, చీర, దుప్పట్లు వీరందరూ సంక్రాంతి కానుకగా భావించాలని కోరారు.
సామాజిక వర్గంలోని అందరూ ఐకమత్యంగా ఉంటే అన్ని సాధించు కోవచ్చుని, 4 సంవత్సరాలుగా తనను అందరూ ఆశీర్వదిస్తూ గుండెల్లో పెట్టుకున్నారని సంతో షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఇదే రీతిన ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి బలంగా ముందుకు నడిపించాలని కోరారు. ఎడ్యుకేష నల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు ఎంతగానో సామాజి కవర్గంలో ప్రతి ఒక్కరికి ఉపయోగపడుతు న్నాయని, రాబోయే రోజుల్లో ఈ ట్రస్టు ద్వారా ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్ కోర్సులు చదివే మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్ అందించే స్థాయికి ఎదగాలని కోరారు. అందుకు అన్ని రకాల సహాయ సహకారాలు కూడా అందిస్తామని తెలియజేశారు.

## (మొదటి పేజీ తరువాయి)

### ప్రజలకు టిట్కో ఇల్లులు ఇస్తామన్న
## హామీని నెరవేర్చాలి?

శాంతియుతంగా నిరసన దీక్ష చేపట్టిననంతరం జిల్లా కలెక్టర్ ఏ.సూర్య కుమారికి వినతిపత్రాన్ని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయ నగరం అసెంబ్లీ ఇంఛార్జ్ పాలవలస యశస్వి అందించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఇల్లు లేని పేదలకు పక్కాఇళ్ల పేరిట నిర్మించిన టిట్కో ఇళ్లులు ఇప్పటికి కూడా అర్హులకు చేరలేదని, గత ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో నిర్మిత మైన ఇళ్లను పేదవాళ్లకు అప్పగించకుండా జాప్యం చేస్తున్నారని, ఆనాడు డబ్బులు కట్టిన పేదవాళ్లు ఈనాటికి వడ్డీలు కడుతూ, పెరిగిన ధరలను తాళలేక, అద్దెలు కట్టుకోలేక దయనీయ స్థితిలో జీవిస్తున్నారని ఆరోపిం చారు. ఆనాడు ఎన్నికల వాగ్ధానంగా టిట్కో ఇళ్లను ఉచితంగా ఇస్తానన్న జగన్ అధికారంలోకి వచ్చి ఆ వాగ్దానాన్ని మరిచి జగనన్న గృహకల్పన పేరుతో పేదల సొంత ఇంటి కలను మరింత జటిలం చేశారు. వారు ప్రవేశపెట్టిన ఇళ్ల పథకంలో ఉచితంగా ఇల్లు ఇస్తామని చెప్పి, గత ప్రభుత్వం ఇస్తానన్న ఇళ్లకు గతంలో మాదిరిగానే డబ్బులు కట్టాలని చెప్పడం విడ్డూరమని, ఇదంతా ఒక ప్రణాళిక లేకుండా జరుగుతుందని, ఏడున్నర సంవత్సరాలుగా ఒక్క ఇల్లు కూడా పేదలకు ఇవ్వలేకపో యాయని ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఇప్పటికైనా జగన్ సర్కార్ కళ్ళు తెరచి ఇల్లు లేని పేదలకు ఉచితంగా గృహాలు ఇవ్వాలని, ఇచ్చిన హామీ లను నెరవేర్చాలని, లేని పక్షంలో లబ్ధిదారులను, ప్రజలను కలుపుకుని ఈ పోరుని ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, వంక నరసింగరావు, త్యాడరామకృష్ణారావు(బాలు), జనసేన కార్పొరేట్ అభ్యర్థులు పొట్నూరు చందు, హుస్సేన్ ఖాన్, దాసరి యోగేష్, పళ్లెం కుమారస్వామి, తాడ్డి వేణుగోపాల్, రవిరాజ్ చౌదరి, కిలారి ప్రసాద్, లాలిశెట్టి రవితేజ, దుర్గేష్, బూర్లీ విజయ్, మిడతాన రవికుమార్, ఎర్నా గుల చక్రవర్తి, సాయి తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ
## కేసు నమోదు చేయాలి

వల్లూరు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ సర్పంచ్ పట్ల అనుచితంగా ప్రవర్తించిన వైసీపీ నాయకులపై కఠిన చర్యలు తీసుకోని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కేసును తప్పుదారి పట్టించే విధంగా సర్పంచ్ ఫిర్యాదుపై కేసు నమోదు చేయకుండా పోలీసులు తప్పుడు పిర్యాదు సృష్టించి వేరే కేసు నమోదు చేసి సరికొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. తక్షణమే మీనాకుమారి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి, మండపేట నియోజకవర్గ ఇంఛార్జ్ లీలాకృష్ణపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.
అనంతరం తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి సరాకుల అబ్బులు మాట్లాడుతూ మా దళిత మహిళ సర్పంచ్ దాసి మీనకుమారికి న్యాయం జరిగే వరకూ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తదుపరి కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరలకు అండగా నిలుస్తాం

**అనంతపురం జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు టీసీ వరుణ్**




**రాంనగర్, (జనస్వరం) :** అనంతపురం పట్టణం, రాంనగర్ లో జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ స్వగృహంలో వడ్డెర సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వడ్డెర సమస్యలను వివరిస్తూ ఎస్టీ జాబితాలో చేర్చాలని, క్వారీ వర్కులలో వడ్డెర్లకు 80 శాతం పనులు ఇవ్వాలని జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్‌కి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ మాట్లాడుతూ వడ్డెర సమస్యలను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఇంఛార్జ్ సాకే పవన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, జనసేన నాయకులు పొదిలి బాబురావు, వడ్డెరలు బీసీ.పొలన్న, బీ.పోలన్న, డీ.రామాంజనేయులు, వీ.రాజు, ఏ.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట రక్తదాన శిబిరం

**సూళ్లూరుపేట, (జనస్వరం) :** నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం దొరవారీ సత్రం మండలలో దొరవారిసత్రం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జనసేనపార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి, సూళ్లూరుపేట నియోజకవర్గం యువ నాయకులు బురకాల లీలామోహన్, సూళ్లూరుపేట నియోజకవర్గం మహిళా నాయకురాలు బురకాల గీతాంజలి, దొర వారిసత్రం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు దువ్వూరు సనత్ కుమార్ ఆధ్వర్యంలో నెల్లూరు రెడ్ క్రాస్ సంస్థ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కార్యదర్శి లీలా మోహన్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా యువత ముందుకు వచ్చి 40 మంది రక్తదానం చేయడం జరిగింది. మెగా రక్తదాన శిబిరానికి విచ్చేసి రక్తదానం చేసిన జన సైనికులకు, మెగా అభిమానులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, వెంకయ్య మునిరాజా, నరేంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.



## నారీస్వరం

# "అప్పుల ఆంధ్రప్రదేశ్"

ఒక రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేయాలి అంటే ఆ రాష్ట్రాన్ని నడిపించే ప్రభుత్వం సమర్ధవంతమైనది అయి ఉండాలి. ప్రజలు ఎన్నుకుని అధికారం ఇచ్చారు అంటే ఆ ప్రభుత్వం ప్రజల అభీష్టాలకు అనుగుణంగా పని చేయాలి, ప్రజాహిత కార్యక్రమాలు, పథకాలు అనేవి అర్హులకు అందేలా చేస్తూ సంక్షేమం సాధించాలి. కోట్ల ప్రజల ఆకాంక్షలు, ఆశలు అడియాశలుగా మారి, విభజన జరిగి విడిపోయిన రాష్ట్రం వివిధ ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అవకాశాలు మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగాలి. అవేమి పట్టని గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల ఊబిలో పడిపోయింది. రాష్ట్ర ప్రయోజనాల కోసం అభివృద్ధి పథంలో పయనించేందుకు అప్పులు చేయటం అవసరం. కానీ ఎందుకు రుణాలు తెస్తున్నామో, ఏం చేయాలో అవగాహన లేకుండా అనుచితంగా అసంబద్ధ నిర్ణయాలతో అందినవన్నీ అందుకొని లక్షల కోట్లలో అప్పులు చేస్తూ అభివృద్ధికి అడ్రస్ లేకుండా చేయటం తప్పు.

ప్రభుత్వం నడిపే వ్యవస్థల్లో పని చేసే ఉద్యోగుల వేతనాలు, వృద్ధులకు, వితంతువులకు ఆసరా కోసం ఇచ్చే పెన్షన్ ల కోసం ప్రతి నెలా అప్పు తెచ్చి జీతాలు, పెన్షన్లు పంపిణీ చేయాల్సిన పరిస్థితిలో, కనీసం గతంలో తెచ్చిన అప్పుల వడ్డీలు కట్టాలన్నా కూడా అప్పు తెచ్చి చెల్లించాల్సిన దుస్థితిలో ఆంధ్రప్రదేశ్ ఉంది ఇది నమ్మి తీరాల్సిన నిజం. చిల్లు పడిన కుండలో ఏం వేసినా ఉపయోగం ఉండదు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రుణాలు చేయడం అలవాటుగా కాదు తప్పని అత్యవసరంగా మారి పోయింది.

ఖాళీ ఖజానా నింపే దారి లేదు, వ్యవసాయం పై శ్రద్ధ లేదు, రైతుకి భరోసా లేదు, పరిశ్రమల స్థాపన లేకపోగా ఉన్నవి రాష్ట్రం నుండి తరలిపోతున్నా పట్టించుకొనే నాథు డు లేడు. మౌలిక సదుపాయాల కల్పన లేదు, రాజధాని లేదు. ఆదాయ మార్గాలు అసలే లేవు. అవకాశాలు అందుకునే ఆలోచన లేదు. పథకాల పేరుతో పంచటానికి అప్పుల కోసం కొత్త పథకాలు రచించటంలో తప్ప వేరే అభివృద్ధి కానరాదు. రాబడి లేని రాష్ట్రంలో గాడి తప్పిన పాలన వల్ల కడగండ్ల పాలు కావటం తప్ప ఏమీ జరగ లేదు, జరగదు. పోనీ కేంద్రం నుండి ఋణాలు తెచ్చుకోవాలి అంటే గతంలో తెచ్చిన అప్పుల లెక్కలు చెప్పాలి. ఏ అభివృద్ధి పనులు చేశారో చెప్పాలి ఏమి చేయని అభివృద్ధి గురించి ఎలా చెప్పాలి అనేది అతి పెద్ద సమస్య. నిబంధనలకు నీళ్లు వదిలి కేంద్రం నుంచి ఋణాలు తెచ్చుకునే అవకాశం వదులుకొని, ఇచ్చే అప్పుపై కోత విధింపును అదనంగా అందుకున్న ఘన చరిత మన రాష్ట్రానిది.

పద్ధతి, పరిమితి, నిర్వహణ, క్రమశిక్షణ లేని అప్పులు రాష్ట్ర ఆర్ధిక వ్యవస్థ పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి అనేది అక్షర సత్యం. వీటికి తోడు కరోనా, ప్రకృతి వైపరీత్యాల వల్ల తీరని నష్టం అభివృద్ధి అనే పదానికి అందనంత దూరంలో మన రాష్ట్రం ఉంది. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించటానికి ఎన్నో మార్గాలు అన్వేషించాల్సిన ప్రభుత్వం రుణాలు పొందటానికి ఎన్ని దారులు ఉంటే అన్ని దారులు ప్రభుత్వం వెతుకుతూనే ఉంది. సెక్యూరిటీ బాండ్ల అమ్మకం, పన్నులు, వివిధ కార్పోరేషన్ ల పేరున ఋణాలు తేవడం, ఆస్తులు తాకట్టు పెట్టటం, అమ్మకాలు చేపట్టటం, రకరకాల పన్నులు వేయటం రుణం దొరికే ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టటం లేదు కేవలం ప్రతి నెల జీతభత్యాలు, పెన్షన్, వడ్డీలు చెల్లించటానికే 9 వేల కోట్ల రూపాయలు కావాలి. ఇవి కాక పరిపాలన కోసం, పథకాల కోసం, వివిధ వ్యవస్థలు నడిపించడానికి ఎంత ఆర్ధిక అవసరతలు ఉంటాయి ఎంత ఋణ భారం ప్రతి నెలా వచ్చి అప్పుల ఖాతాలో చేరుతుందో ఊహించలేము.

ఆదాయం ఉంటే ఖర్చు చేయాలి ఇది ప్రాథమిక సూత్రం మనకు ఆదాయం అంతంత మాత్రమే అవసరాలు అనంతం. అప్పులు చేసి పథకాలంటూ పంచుకుంటూ పోతే ప్రతి నెలా అప్పులు చేస్తూ ఇంకో రెండున్నర ఏళ్ళు ప్రభుత్వాన్ని ఎలా నడిపిస్తారో, లక్షల కోట్లల్లో అప్పులు తెచ్చి వందల కోట్లల్లో వడ్డీలు చెల్లించటం అదీ అప్పు చేసి చెల్లించటం పాలన కాదు. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తమై, అగమ్యగోచరంగా మారిపోవడం, సంక్షేమ పథకాలు మన రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టటం ఖాయం.

#Written By
–టీమ్ నారీస్వరం

### గాతపాడు గ్రామంలో

## రోడ్డు సదుపాయం కల్పించాలి



**అరకు, (జనస్వరం) :** విశాఖపట్నం జిల్లా అరకు నియోజకవర్గం అరకువెలి మండలం ఇరగాయి పంచాయితీ మ గాతపాడు గ్రామంలో అరకు జనసేనపార్టీ బృందం పర్యటించడం జరిగింది. అలాగే గ్రామస్తులతో సమావేశమై గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామమంలో ఎప్పుడో తవ్వేసిన మట్టి రోడ్డు ఏదైనా పెద్ద కష్టం వస్తే గ్రామం నుండి ఎటువైపు తీసుకు వెల్లలన్న చాలా కష్టం రోడ్డు సదుపాయం గతాపాడు గ్రామంలో రోడ్డు సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామంలో అంగన్వాడీ కేంద్రం, స్కూల్ బిల్డింగ్ లేదు. మంచి నీటి సదుపాయం లేదు. గ్రామంలో వెంటనే మంచి నీటి స్కూల్ బిల్డింగ్ అంగన్వాడీ బిల్డింగ్ సదుపాయం కల్పించాలని గ్రామస్తులతో కలిసి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొని అధికారులపై, ప్రభుత్వంపై వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే గ్రామస్తులతో పోరాటం ఉధృతం చేస్తామని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అనారోగ్య బాలికకు ఆర్థిక సాయం



**రాజోలు, (జనస్వరం) :** తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గం సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెం గ్రామంలో ఆచంట పద్మావతి అనే 22 సంవత్సరాల అమ్మాయి కీళ్ల వాతంతో బాధపడుతున్న విషయాన్ని కువైట్ లో ఉన్నటువంటి కడప రైల్వేకోడూరుకు చెందిన గుంటూరు శంకర్ దృష్టికి తీసుకువెళ్లారు. అతను వెంటనే స్పందించి అతని పుట్టినరోజు సందర్భంగా పదివేల రూపాయలు ఆ కుటుంబానికి జనసేన గల్ఫ్ కార్మికులు గ్రూపు సభ్యులు మునెయ్య గంటా రామకృష్ణ, సూర్యారావు, గుబ్బలప్రసాద్, నాగ చందూల సహాయసహకారాలతో మండేల బాబి నాయుడు ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేశవదాసుపాలెం గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, జనసేన నాయకులు, జనసైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామస్తులు అందరూ కూడా గుంటూరు శంకర్ అందించిన సహాయానికి గుంటూరు శంకర్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా గుంటూరు శంకర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## జనసైనికుడికి ఆర్థిక సాయం



**ఆమదాలవలస, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గం పొందూరు మండలం రెడ్డిపేట గ్రామనికి చెందిన జనసైనికుడికి యాక్సిడెంట్ అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న ఆమదాలవలస ఇంఛార్జ్ పేడాడ రామ్మోహనరావు గారు ఆసుపత్రికి వెళ్లి జనసైనికుడికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. అలాగే డాక్టర్ తో మాట్లాడి విషయాలు తెలుసుకొని ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది.

# ఏఐవైఎఫ్ అధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమవేశం

### జనసేన పార్టీ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ ఆదేశానుసారం సమావేశంలో పాల్గొన్న జనసేన నాయకులు

**విజయవాడ, (జనస్వరం) :** ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలోని దాసరి భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు వెంకట మహేష్ ఆదేశానుసారం ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజా నాయుడు మాట్లాడుతూ సీఎం జగన్ జనవరి 1న ప్రకటిస్తున్నామని చెప్పిన జాబ్ క్యాలెండర్ ప్రకటించక పోగా ప్రభుత్వ ఉద్యోగస్తుల విరమణ వయస్సుని 62 సంవత్సరాలకు పెంచుతున్నట్లు ప్రకటించి నిరుద్యోగ యువతకు అన్యాయం చేశారన్నారు. 2.35 లక్షల మంది ఎంతగానో ఆశతో ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువత మీద నీళ్లు చల్లారు జీఓ-39 ప్రకారం ప్రతి సంవత్సరం 10,143 ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి నిరుద్యోగ యువతని రోడ్డున పడేసారన్నారు. నిరుద్యోగ యువత మంగళగిరి కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని కలిసి వారి సమస్యల్ని తెలియజేయగా ఆ సమస్యపై పవన్ కళ్యాణ్ స్పందించి రాష్ట్రమంతటా కూడా ప్రతి జిల్లాలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధి కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేసినట్లు తెలియజేశారు. అదేవిధంగా విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకటమహేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. దానికి యువత కూడా భారీ ఎత్తున మద్దతు లభించింది. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయో పరిమితి 62 సంవత్సరాలకి పెంచడాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా నిరుద్యోగ యువతకి ఎప్పుడూ కూడా జనసేన పార్టీ అండగా ఉంటుందని, మీరు చేసే ప్రతి పోరాటానికి జనసేన పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు అజాస్ షేక్, చిన్నారావు మరుపిళ్ల తదితరులు పాల్గొన్నారు.







## 317 జీఓను రద్దు చేయాలి?

### ఉమ్మడి వరంగల్ జిల్లా జనసేనపార్టీ ఇంఛార్జ్ ఆకుల సుమన్



**హనుమకొండ, (జనస్వరం) :** జి.ఓ నెంబర్ 317ను రద్దు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జ్ ఆకుల సుమన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఘన చరిత్ర గల తెలంగాణ ఉద్యమం ముల్కి నిబంధనలతో మొదలై 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో సుఖాంతం అయిందని అనుకున్నాం కానీ 317 జీఓతో సమస్య మళ్లీ మొదటికి వస్తుందని అను కోలేదు. తెలంగాణ ఉద్యమ చరిత్ర గలవారి ప్రభుత్వంలో ఈ విధమైన పరిస్థితి దాపురించడం శోచనీ యమన్నారు. స్థానికత ఆధారం గానే చేయాలి. ఈ 317 జి.ఓ వలన ఉద్యోగులు అనేక ఇబ్బందులు పదుతున్నారన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల సంఘాలతో, ప్రతిపక్ష పార్టీలతో చర్చించి బదిలీ లను చేయాలని కోరారు. 317జి.ఓ రద్దు చేసేవరకు జనసేనపార్టీ ఆధ్వ ర్యంలో ఆందోళన కార్యక్రమలు చేపడతామని తెలిపారు.

## జనసేనపార్టీలో భారీ చేరికలు

**అనంతపురం అర్బన్, (జనస్వరం) :** అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయతీలో జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ జనసేన జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఆయన సమక్షంలో టిడిపి, వైసిపి పార్టీల కార్యకర్తలు 200 మంది జనసేన పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యక్రమాల కార్యనిర్వాహణ కార్యదర్శి భవానీ రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళి కృష్ణ, రాప్తాడు ఇంఛార్జ్ సాకే పవన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పత్తి చంద్రశేఖర్, నాగేంద్ర, కార్యదర్శులు రాపాక ధనంజయ్, సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, నారాయణస్వామి, విజయ్ కుమార్, జయలక్ష్మి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ పద్మ, రూప, అర్బన్ నాయకులు జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## జనసేన మాటలు - జనంలోకి

### అరకు జనసేన నాయకులు



**అరకు, (జనస్వరం) :** విశాఖ మన్యం అరకు నియోజకవర్గము అనంతగిరి మండలం, టోకూరు పంచాయతీ పరిధిలో గల బోడుగూడా గ్రామంలో సోమవారం జనసేన పార్టీ నాయకులు సాయిబాబా ఆధ్వర్యంలో ఆయా గ్రామంలో పర్యటించడం జరిగింది. ముందుగా గ్రామస్తులతో సమావేశమై సమస్యల పట్ల చర్చించడం జరిగినది. అనంతరం ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు గూర్చి గిరిజనులకు వివరించారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వానికి తేడా అంటూ ఏమీ లేదని రెండు పార్టీలు కూడా గిరిజన బతుకులతో ఆడుకుంటున్నారని, వీరికి బుద్ధి చెప్పే రోజులు వస్తాది అని మీరు అందరూ సిద్ధంగా ఉండాలని తెలిపారు. గిరిజనులకు ఉన్నటువంటి హక్కులను, చట్టాలను పటిష్ఠంగా అమలు చేయకపోయిన, గిరిజన చట్టాలు హక్కులకోసం పోరాడుతున్న ప్రజాసంఘ నాయకులను ముందస్తు అరెస్టు లతో ఉద్యమాలను అణిచివేసే ధోరణి వైయస్సార్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని, అరెస్టులతో ధర్మాలు ఆపలేరని ప్రజా అవసరాల రీత్యా ఉపయోగపడే ఉద్యమాలకు కులాలకు అతీతంగా మతాలకతీతంగా ప్రజాసంఘాల కతీతంగా గిరిజనుల అందరూ కలిసి రావలని పిలుపునిచ్చారు. దీనికి ముందుగా జనసేన మాటలు - జనంలోకి తీసుకెళ్లారు. జనసైనికులు అజయ్, చంటి పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలి



**పాలకొండ, (జనస్వరం) :** పట్టణంలో శ్రీ కోటదుర్గమ్మ తల్లి జంక్షన్ పరిధిలో ధాన్యం రైతులుకి అండగా ఉండటానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భన. సత్తిబాబు మాట్లాడుతూ తడిసిన ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కల్పిం చాలని, రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని సీఎం రైతులకు న్యాయం చేయాలని ఈ సభాముఖంగా తెలియచేయడం జరిగింది.

# డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టాలి

- ముప్పైఐదు ఏళ్లుగా డ్రైనేజీ కాలువలు లేక ఇబ్బందులు
- యన్ లక్ష్మిరెడ్డి పల్లి గ్రామ వాస్తులకు ఆరోగ్యాన్ని ప్రసాదించండి
- లేకపోతే ఫిబ్రవరి 2వ తేది నుండి నిరాహార దీక్ష
- జనసేన నేత డాకర్ట్ యుగంధర్ పొన్న



**గంగాధర నెల్లూరు, (జనస్వరం) :** చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలం మల్లేపల్లి గ్రామ పంచాయతి నెల్లేపల్లి గ్రామ పంచాయతీ, యన్ లక్ష్మిరెడ్డి పల్లి గ్రామంలో సుమారు వందకు పైగా కుటుంబాలు నివాసమున్న గ్రామంలో 35 సంవత్సరాలుగా డ్రైనేజీ కాలువలు లేక గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీలు నీరు ప్రతినిత్యం ఏడు వీధుల గీత ప్రవహిస్తూ ఉండడంవల్ల, తరచూ ఈ గ్రామంలోని పిల్లలు, వృద్ధాప్యంలో ఉన్న వారు అప్పుడప్పుడు అనారోగ్యం పాలవుతూ, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. యన్ లక్ష్మిరెడ్డి పల్లి గ్రామలో ఏడు వీధులలో డ్రైనేజీ నిర్మించాలి. డ్రైనేజి నిర్మాణం చేపట్టకపోతే ఫిబ్రవరి 2వ తేదీ నుంచి నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. గొప్పలు చెప్పుకోవడం తప్ప చేతగాని ప్రభుత్వం అని వైసిపి నిరూపించుకుంటూ ఉందని ఎద్దేవా చేశారు. నోరు తెరిస్తే కోట్లు తప్ప, ఇంకేమీ లేదని వ్యంగ్యాస్త్రాలు విసిరారు.

ఈ కార్యక్రమంలో గంగా ధర నెల్లూరు మండల్ అధ్యక్షులు జైపాల్ రాజు, ప్రధాన కార్యదర్శి వెంకటాద్రి, కార్వేటి నగరం టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, ప్రధాన కార్య దర్శి సూర్య, జనసేన నాయకులు జయరాజ్, జనసైనికులు చింటూ, సురేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గడప - గడపకు నూతన సంవత్సర క్యాలెండర్



**చంద్రగిరి, (జనస్వరం) :** జనసేన సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ గారి ఆలోచనలు అద్దం పట్టేలా పార్టీ సిద్ధాంతాలు ప్రతిబింబించేలా 2022 క్యాలెండర్ రూపొందించి వాటిని ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ఉంచేలా చేపట్టిన నగరి నాయకుల ఆదేశానుసారం ఈరోజు చంద్రగిరి నియోజకవర్గం, అర్బన్ మండలంలో నూతన సంవత్సర మరియు సంక్రాంతి క్యాలెండరును గడప - గడపకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, మండల అధ్యక్షులు యువకిషోర్, జనసేన సాయి, బాలు ఇతర జనసైని కులు తదితరులు పాల్గొన్నారు.

## మండూరు గ్రామస్థులకు దుప్పట్లు పంపిణీ



**వేమూరు, (జనస్వరం) :** గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గంలో సంక్రాంతి పండగ సందర్భంగా మండూరు గ్రామంలో చుండూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు అమ్మిశెట్టి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన స్పూర్తితో జనసేవ కార్యక్రమం ద్వారా మంచి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అలాగే మండూరు గ్రామస్థుల అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి మహేష్, అమృతలూరు అధ్యక్షులు రమేష్, కిషోర్, దేవిరెడ్డి రాజశేఖర్, దేవిరెడ్డి యస్వంత్, సాయి బాలాజీ, శివకృష్ణ, రెడ్డి శివకోటేశ్వర రావు, త్రినాధ్, రెడ్డి మణి పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 13వ రోజు KNOW MY CONSTITUENCY



**శ్రీకాళహస్తి, (జనస్వరం) :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార దిశగా, పార్టీ బలోపేతం దిశగా నియోజకవర్గ ఇంఛార్జ్ వినుత కోటా గారు ప్రారంభించిన KNOW MY CONSTITUENCY కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్డీకే నగర్ లో పర్యటించి, ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మఖ్యంగా రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ కాలువలు లేవు. పట్టణంలోనే మునిసిపాలిటీకి అధికంగా పన్నులు ఇళ్ళ నిర్మాణం కోసం మా ప్రాంతం నుండే కడుతున్నామన్నారు. కానీ మా ప్రాంత ప్రజల సమస్యలను మునిసిపల్ సిబ్బంది అస్సలు పట్టించుకోవడం లేదని, వర్షం సమయంలో డ్రైనేజీ కాలువలు, రోడ్లు నిర్మాణం లేనందున తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వినుతకి తెలియజేశారు. ప్రజల సమస్యలను మునిసిపల్ కమిషనర్కి, జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేలా జనసేన పార్టీ ప్రజల తరఫున పోరాడుతామని వినుత ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం ఇటీవల కానిస్టేబుల్ వేధింపులకు గురై ఆత్మహత్య చేసుకున్న వలంటీర్ ఉమామహేశ్వరి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. దోషులకు శిక్ష పడేవరకు వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు భవాని శంకర్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు రాఘవయ్య, తొట్టంబేడు మండల అధ్యక్షులు గోపి, నాయకులు గిరీష్, సురేష్, నితీష్, చందు, కృష్ణమూర్తి, జనసైనికులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు నియోజకవర్గ జనసేనపార్టీ ఆత్మీయ సమావేశం

**ఆత్మకూరు, (జనస్వరం) :** యూత్ ఫార్మేషన్ డే సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గంలోని వివిధ సమస్యలపై భవిష్యత్ పోరాట కార్యాచరణ గురించి చర్చించేందుకు జనసేన పార్టీ యూత్ ఆధ్వర్యంలో సంగం మండలం దువ్వూరు నుండి ఆత్మకూరు వరకు భారీ బైక్ ర్యాలీ, సంగం గ్రామంలో జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం అనంతరం ఆత్మకూరు జనసేన పార్టీ కార్యాలయంలో భవిష్యత్ కార్యాచరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం గల 100 మంది యువకులు ఉంటే చాలు, ఈ దేశ స్థితిగతులను మార్చి వేయొచ్చు అన్న స్వామి వివేకానంద గారి స్పూర్తిని గుర్తు చేసుకున్నారు. ఆత్మకూరు నియోజకవర్గ రూపురేఖలను మార్చేసే శక్తి గల, అభివృద్ధిని పరుగులు పెట్టించగలిగే ఆత్మకూరు అభివృద్ధి సోపానాలైన నడికుడి - కాళహస్తి రైల్వే మార్గం భూసేకరణ, ఆనం సంజీవరెడ్డి ఎత్తిపోతల పథకం, చుక్కల భూమి సమస్య, సంగం బ్యారేజీ, సమగ్ర సోమశిల పథకం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ఇండస్ట్రియల్ పార్క్ నుండి పరిశ్రమల తరలింపు, నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితి మొదలగు నియోజకవర్గ సమస్యలపై భవిష్యత్తులో పోరా టాలు చేసేందుకు జనసేన పార్టీ ఒక కార్యాచరణ రూపొందించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.




## వైసిపికి బుద్ధి చెప్పే రోజు తొందర్లోనే వస్తుంది?
### జనసేన వీరమహిళ రాయపాటి అరుణ



**ఒంగోలు, (జనస్వరం) :** సంక్రాంతి సంబరాలులో భాగంగా ఒంగోలు ఫస్ట్ డివిజన్లో ఈ నెల 12వ తేదీన జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరగాల్సిన ముగ్గుల పోటీలు మంత్రి అనుచరుల ఒత్తిడి మూలంగా రద్దు చెయ్యటం జరిగింది. ప్రజాస్వామ్యంలో ఇలాంటి అనాగరిక ఆంక్షలు ఏంటీ? కేవలం ముగ్గుల పోటీకే బయపడి కార్యకర్తల కుటుంబ సభ్యులకు ఫోన్లు చేసి పోలీస్ లతో కొట్టిస్తాం, కేసులు పెట్టిస్తాం అని బెదిరించటం ఏంటీ? మనం అంబేద్కర్ గారి రాజ్యాంగంలో వున్నామా? లేక ఒంగోలు లో ఏదైనా వైసీపీ ప్రత్యేక రాజ్యాంగం నడుస్తుందా! అని ప్రకాశం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి రాయపాటి అరుణ అన్నారు. వైసీపీ పార్టీ మరియు నాయకులు ప్రజా ధారణ వున్నా వాళ్ళమీ అందుకే గెలిచామని చెప్పుకుంటున్నారు.

అట్లాంటి వాళ్ళు జనసేన పార్టీ నిర్వహించే ముగ్గుల పోటీకే ఎందుకు భయపడుతున్నారు. ఈ రాష్ట్రం లో ప్రజలకి స్వేచ్ఛ లేదా? మీరు నిజంగా సుపరిపాలన చేస్తుంటే ఎందుకు జనసేనపార్టీని చూసి భయపడుతున్నారు. మీకు ప్రజలే బుద్ధి చెప్పే రోజు తొందర్లో వస్తుంది సిద్ధం గా వుండండి అని అన్నారు.

## జనసేన పార్టీ క్యాలెండర్ ను ఆవిష్కరణ



**చీమకుర్తి, (జనస్వరం) :** మండల జనసేనపార్టీ ఆధ్వర్యంలో స్థానిక దీన్నేపురంలోని తోట సుధాకర్ ఇంటి వద్ద చీమకుర్తి మండల జనసేన పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ జనసేన నాయకులు, కార్యకర్తలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు పల్లపు శివప్రసాద్ మాట్లాడుతూ 3వ వేవ్తో కరోనా బాధితుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్న సందర్భంలో రాబోయే రోజుల్లో మరింత కరోనా వ్యాప్తి పెరిగే అవకాశం ఉందని రానున్న రోజుల్లో లాక్ డౌన్ విధించే అవకాశం ఉందని. లాక్ డౌన్ కనుక పెడితే నిరుపేదలు ఇబ్బంది పడతారు వారికి మన జనసేన పార్టీ నుంచి అండగా నిలబడాలని తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి జనసైనికులు అందరూ కృషి చేయాలన్నారు. రానున్న 2024 ఎలక్షన్ లో అధికారం మనదే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండలం జనసేన పార్టీ నాయకులు ముత్యాల సురేష్, యాదాల కోటి, దరిమడుగు నాగరాజు, బండి ప్రసాద్, తోట సుధాకర్, తాతినేని రాము, కణాల మారుతి, ముప్పరాజు వెంకన్న, చల్లా వెంకట్రావు, చల్లా సురేష్, విన్నకోట కృష్ణ, షేక్ బాబు, పొన్నపల్లి శ్రీహరి, దాసరి కొండలు, శ్రీనాథ్, వేమన నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కోవిడ్ నిబంధనలతో పండుగ జరుపుకోవాలని పిలుపు
- పండగ పూట రైతులకు కన్నీళ్ళు పెట్టిస్తోన్న వైసీపీ ప్రభుత్వం?
- సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి



**విజయనగరం, (జనస్వరం) :** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం అసెంబ్లీ ఇంఛార్జ్ పాలవలస యశస్వి జిల్లా ప్రజలకు గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కోవిడ్ కేసులు అమాంతంగా పెరుగుతున్న తరుణంలో కరోనా పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అందరూ మాస్కులు విధిగా ధరించి, చేతులు ఎప్పటికప్పుడు శానిటైజర్ చేసుకుంటూ, ప్రజలు గుమిగూడిన ప్రదేశాలలో తిరగకుండా భౌతిక దూరం పాటించాలని పిలుపునిచ్చారు. పండుగ అనగానే ప్రయాణాలు పరిపాటి, పెరుగుతున్న కరోనా కేసులను దృష్టిలో పెట్టుకుని అత్యవసర పనుల కోసం తప్పా, ఊరకనే పండుగురోజుల్లో బహిరంగ ప్రదేశాల్లో తిరగకుండా కుటుంబ సభ్యులతో ఇంట్లోనే పండుగ జరుపుకోవాలన్నారు. త్వరలోనే జనసేన పార్టీ ఆధ్వర్యంలో మా జనసైనికుల ద్వారా మాస్కులు, శానిటైజర్లు, పంచిపెడతామని అన్నారు. రైతు సుభిక్షంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని, పండిన పంటలు ఇంటికొచ్చిన వేళలో జరుపుకొనే ఈ సంక్రాంతి పండుగలో ప్రస్తుత వైసీపీ పాలనలో రాష్ట్రంలోను, జిల్లాలోను రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు లేక, ధాన్యం కొనుగోలు చేయకుండా పండగ టిపూట రైతులకు కన్నీళ్ళు పెట్టిస్తోన్న ప్రభుత్వం గా ఈ వైసీపీ చరిత్రలో నిలుస్తోందన్నారు.

## తిరుపతిలో జనసేన పార్టీలోకి చేరికలు



**తిరుపతి (జనస్వరం) :** తిరుపతి 15వ వార్డు నందు ఇంచార్జి కిరణ్ రాయల్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు రాజా రెడ్డి సమక్షంలో సుమారు 50 మందికి పైగా ఎస్సీ, ఎస్టీ, బిసి యువత జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో యువత జనసేన పార్టీ వైపే మొగ్గు చూపుతోందని, ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీ, టీడీపీ పార్టీలను నమ్మే పరిస్థితి లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అప్పులకు ప్రజలు విసుగు చెందన్నారు. జనసేనపార్టీ సిద్ధాంతాలను, పవన్ కల్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్ యాదవ్, హేమకుమార్, బాబ్జి, వీర మహిళలు వనజ, కీర్తన, లత, బలరాం, రమేష్, సుమన్, శేష, అరుణ్, శేషు, నిరంజన్, పృథ్వీ, మునుస్వామి, జనసైనికులు మనోజ్, రాజేంద్ర, బాలాజీ, బాలసుబ్రహ్మణ్యం, రాజేష్, వీరమహిళలు, జిల్లా నాయకులు, జనసైనికులు అతిథులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి?



**అరకు, (జనస్వరం) :** రాష్ట్రంలోని సచివాలయ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలని అరకు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సాయిబాబా, దురియా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం జనసైనికులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సాయిబాబా, దురియా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు సచివాలయ ఉద్యోగస్తులకు రెండేళ్ల పూర్తయిన అనంతరం సచివాలయ ఉద్యోగ సంఘం రెగ్యులర్ రైజ్ చేస్తానని ఆనాడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. హక్కుల సాధన కోసం ప్రశ్నిస్తున్న ఉద్యోగులను భయభ్రాంతులు చేయడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి సచివాలయ ఉద్యోగులకు పేస్కెల్ పెంచాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు సన్యాసిరావు, గెమ్మిలి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో విటమిన్ ఆహారం పంపిణీ



**గుంటూరు (జనస్వరం) :** జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు జన్మదిన సందర్భంగా అరమళ్ళ సుజిత్ గారి ఆధ్వర్యంలో బాపట్ల స్థానిక గవర్నమెంట్ హాస్పటల్ లో గర్భిణీ వార్డులో పాలు, బ్రెడ్, పండ్లు, పంపిణీ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ గాదె వెంకటేశ్వరరావు నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కార దిశగా పోరాటం చేస్తుంటారు. జనసేనాని సూచనల మేరకు జిల్లా అధ్యక్షుడిగా జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. ఆయన సారథ్యంలో జిల్లాలో పటిష్టమైన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని చేపడతామని అన్నారు. మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊస ప్రసాద్, కొత్రా మణికంఠ, కార్తీక్, తిరుమల రావు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట జనసేనపార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**సూళ్లూరుపేట, (జనస్వరం) :** నెల్లూరు జిల్లాలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు సూళ్లూరుపేట నియోజక వర్గం దొరవారి సత్రం మండలం మేలంతూరు గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. క్రికెట్ పోటీలకు మొదటి బహుమతి 5116, రెండో బహుమతి 2500 నెల్లూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బురకాల లీలా మోహన్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. మహిళలకు ముగ్గుల పోటీలకు మొదటి బహుమతి రైస్ కుక్కర్, రెండో బహుమతి నాన్ స్టిక్ పెనుము, మూడో బహుమతి శారీని సూళ్లూరుపేట నియోజకవర్గం మహిళా నాయకురాలు బురకాల గీతాంజలి చేతుల మీదుగా మరియు ఆ గ్రామం సర్పంచ్ మణియ్య చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, జనసైనికులు, మహిళలు పాల్గొనడం జరిగింది.




## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### జనసేన నాయకులు గాదె పృథ్వి

**జనగామ, (జనస్వరం) :** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గములో జనసైనికులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు గాదె పృథ్వి పిలుపునిచ్చారు. డివిజన్ కేంద్రంలో జనసేన పార్టీ నియోజకవర్గ స్థాయి క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రశ్నించేతత్వం అలవర్చుకుని ప్రజల పక్షనా నిలబడి సమస్యలపై పోరాడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సమస్యలపై జనసేన నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. పార్టీని జనంలోకి తీసుకెళ్తూ క్షేత్ర స్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేయాలని కోరారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నించే దిశగా జనసేన పార్టీ ఎదిగే అవకాశాలు ఉన్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు శేషాద్రి సందీప్, మహమ్మద్ రజాక్, మునిగేలా పవన్, మిడిదే ప్రశాంత్ రెడ్డి, చుక్క నవీన్, సాంబ శివ, మహమ్మద్ బషీర్, రోహిత్, ఉదయ్, విజయ్, ప్రశాంత్, రాకేష్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లాలో అట్టహాసంగా జనసేన మండలాధ్యక్షుల ప్రమాణ స్వీకారం



**అనంతపురం, (జనస్వరం) :** అనంతపురం నగరంలోని స్థానిక రుద్రంపేట మనో ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జనసేన జిల్లా అధ్యక్షులు టీ.సీ వరుణ్ అధ్యక్షతన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని పలు మండలాల అధ్యక్షుల ప్రమాణ స్వీకారం అట్టహాసంగా నిర్వహించారు. వారికి నియామక ఉత్తర్వులు అందించారు. వారితో పాటుగా జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధు సూదన్ రెడ్డి లు మాట్లాడుతూ నియామక పత్రాన్ని అందుకున్న మండల అధ్యక్షులు అందరికీ మీపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పని చేయాలన్నారు. జనసేన పార్టీని క్షేత్ర స్థాయికి తీసుకెళ్లి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఇంచార్జ్ ఆకుల ఉమేష్, రాయదుర్గం ఇంచార్జ్ మంజునాథ్ గౌడ్, రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్, పత్తిచంద్రశేఖర్, నాగేంద్ర, దాసరి రామాంజనేయులు. కార్యదర్శులు ధనుంజయ్, కిరణ్ కుమార్, గౌతమ్, చొప్ప చంద్రశేఖర్, మణికంఠ, రమణ, సురేష్, సంజీవరాయుడు, కోన చంద్రశేఖర్, బొగ్గరం శ్రీనివాసులు, లక్ష్మీనరసయ్య, సంయుక్త కార్యదర్శులు చంద్రశేఖర్, శివ, విజయ్ కుమార్, అనురాధ, జయమ్మ, బొమ్మల పురుషోత్తం రెడ్డి, జీవన్ కుమార్, రాజేష్ మధు, రామాంజనేయులు నాయకులు, జనసైనికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో అల్లాడుతున్న పేద, సామాన్య కుటుంబాలు

- 2000 పేద సామాన్య కుటుంబాలకు సంక్రాంతి కానుక పంపిణీ
- జగన్ రెడ్డి పాలనలో సంక్రాంతి పండగ ఎక్కడ..?
- నిత్యావసర సరుకుల రేట్లు పెరుగుదలతో పిండివంటలకు దూరమైన సామాన్య ప్రజలు.
- సామాజిక వర్గాల మధ్య, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వారిని చెప్పుతీసి కొట్టండి.
- టిడ్కో ఇళ్ల గృహప్రవేశం ఎప్పుడు ? సెంటు భూమి అడవుల్లో ఇస్తే తీసుకోవాలా ?
- పండగ చేసుకోవడానికి 2000 లేవు వన్టైమ్ సెటిల్మెంట్ కింద 20,000 ఏవిధంగా చెల్లిస్తారు?
- ప్రభుత్వంపై జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షుడు, నగర పశ్చిమ నియోజకవర్గ ప్రతినిధి పోతిన వెంకట మహేష్ ప్రశ్నల వర్షం



విజయవాడ, (జనస్వరం) : జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ 40వ డివిజన్ అధ్యక్షులు, ఐజా గ్రూప్ చైర్మన్, రజా కమిటీ ప్రెసిడెంట్ షేక్. గయసుద్దిన్ ఆధ్వర్యంలో 2000 పేద సామాన్య కుటుంబాలకు 11 రకాలతో కూడిన నిత్యావసర సరుకుల సంక్రాంతి కానుక కిట్లను భవాని హాస్పిటల్ రోడ్డు నాగార్జున వీధి భవానిపురంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జ్ పోతిన వెంకట మహేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహేష్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పేద సామాన్య వర్గాలు రంజాన్, క్రిస్మస్, సంక్రాంతి పండుగలను ఆనందంతో చేసుకోవాలని మంచి మనసుతో గయసుద్దీన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం చాలా గొప్పదని కొనియాడారు. ఓటమి తర్వాత కూడా ప్రజలకు నిత్యం సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం గయసుద్దీన్ ఉన్నతమైన మనసును తెలియజేస్తుందని, ప్రస్తుత సమాజంలో లబ్ధి పొందేందుకు కులం మతం అంటూ ప్రజలను విడదీస్తూనటువంటి వారిని చెప్పుతీసి కొట్టాలన్నారు. భగవంతుడు గయసుద్దిన్ కు మంచి భవిష్యత్తును ప్రసాదించాలని రాబోయే రోజుల్లో ఉన్నతంగా ఎదిగేందుకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సీఎం జగన్ రెడ్డి పాలనలో పేద సామాన్య ప్రజల పండగ చేసుకునే వాతావరణం లేదని నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని తెలియజేశారు. పెరిగిన ధరలను నియంత్రించడంలో జగన్ రెడ్డి పూర్తిగా వైఫల్యం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజలు ఎవరు ఆనందంతోలేరని ఉపాధి ఉద్యోగాల్లేక చేతిలో డబ్బులు లేక కనీసం జత బట్టలు కొనుక్కునే, కేజీ పిండి వంటలు వండుకునే నిస్సహాయ స్థితిలో ఉన్నారంటే జగన్ పాలన ఎంత దారుణంగా ఉందో రాష్ట్ర ప్రజలకు అర్థమైందన్నారు. టిడ్కో ఇళ్లను తక్షణమే నిర్మాణం పూర్తి చేసి పేద సామాన్య ప్రజలకు అందజేయాలని, సెంటు భూమి విజయవాడ నగర ప్రజలకు అడవుల్లో అందజేశారని, వాటి వల్ల ఏమాత్రం ఉపయోగం లేదని, అదే విధంగా పేద ప్రజలు పండగ చేసుకోవడానికి రెండు వేల రూపాయలు చేతులు లేక అల్లాడుతుంటే వన్టైమ్ సెటిల్మెంట్ పథకం కింద 20 వేల రూపాయలు ఏ విధంగా ఇస్తారని ప్రశ్నించారు. దీనికి వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. ఈ అన్ని అంశాలపై అతి త్వరలోనే జనసేన పార్టీ విజయవాడ తరఫున పేదల పక్షాన న్యాయం జరిగేంత వరకు పోరాడుతామన్నారు. అనంతరం షేక్.గయసుద్దిన్ మాట్లాడుతూ పేద సామాన్య వర్గాలు ఆనందంగా సంక్రాంతి పండగ చేసుకోవాలని, 40వ డివిజన్ లో 2000 మందికి ఐజా గ్రూప్ తరఫున 11 రకాల నిత్యావసర సరుకుల కిట్‌ను సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. సేవా కార్యక్రమాలతో పాటు పేద ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే అంతవరకు పోతిన మహేష్ సూచించిన విధంగా పోరాడుతామని ప్రజలకు అండగా నిలబడతామని అధికారపార్టీ అరాచకాలను ఎండగడతామన్నారు. తనకు అండగా నిలబడుతున్న కుటుంబ సభ్యులకు, సోదరులకు, అక్కా చెల్లెళ్లకు, స్నేహితులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు పేద సామాన్య వర్గాల కోసం చేస్తామని భగవంతుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన పార్టీ నాయకులు షేక్.మున్నా, షేక్. గౌసియా, వీర రెడ్డి, డీ.దుర్గారావు, నాగార్జున, తాజ్ నౌత్.మైనర్ బాబు, స్టాలిన్ శంకర్, 41వ డివిజన్ అధ్యక్షులు కూరాకుల సురేష్, 38వ డివిజన్ అధ్యక్షులు తమ్మిన లీలాకరుణాకర్, 48వ డివిజన్ అధ్యక్షులు కొరగంజి. రమణ, 53వడివిజన్ అధ్యక్షులు పొట్నూరు శ్రీనివాసరావు, జనసేన పార్టీ నగర సహాయ కార్యదర్శి గన్ను. శంకర్, బావిశెట్టి శ్రీను, పొలిశెట్టి. శివ, పోతిన.అదిత్, మదన్, రాజు, సాయి, ముంతపురం. రాజేష్, అప్పారావు, పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి స్టవ్, గ్యాస్ సిలిండర్ పంపిణీ



వెదురుకుప్పం, (జనస్వరం) : బొమ్మయ్య పల్లి గ్రామపంచాయతీ బొమ్మయ్యపల్లి గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కవిత అనే ఒక నిరుపేద మహిళలకు స్టవ్, గ్యాస్ సిలిండర్ ను జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ యుగంధర్ పొన్న అందజేశారు. అదే విధంగా జావేద్ తుఫాన్ వల్ల దెబ్బతిన్న గృహాన్ని సందర్శించి ఆ కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ జనసేన పార్టీ సేవకే గాని సంపాదనకు కాదని అంచెలంచెలుగా అది అభివృద్ధి చెందుతూ నిరూపితమవుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా చరిత్ర లో నిలిచి పోయే విధంగా పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని అభివర్ణించారు. సర్వారంగ సమగ్రాభివృద్ధి ఈ రాష్ట్రంలో ఒక్క పవన్ కళ్యాణ్ ద్వారా మాత్రమే సాధ్యం అని తెలిపారు.

ప్రజా సేవే జనసేన పార్టీని ముందుకు తీసుకెళ్తుందని, 2023 జమిలి ఎలక్షన్ అయినా, 2024 జనరల్ ఎలక్షన్ అయినా కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని, యువత భవిష్యత్తు మార్గదర్శి పవన్ కళ్యాణ్ మాత్రమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పురుషోత్తం, జిల్లా సం యుక్త కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షులు సతీష్, ముని, కార్వేటి నగరం మండల ఉపా ధ్యక్షులు విజయ్, వెంకటేష్, రాజు, గుణ, మోహన్, కేశవ్, దినకర్, వినోద్ కుమార్, జనసైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోతిన మహేష్ అధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




విజయవాడ, (జనస్వరం) : విజయవాడ పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో పోతిన వెంకట మహేష్ చేతుల మీదుగా నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. దీంట్లో భాగంగా గురువు మదన్ కుమార్, వల్లంశెట్టి రాజు, ఆలమూరు సాంబశివరావు, నల్లబెల్లి కనకారావు, పులిచేరి రమేష్, నారంశెట్టి కూర్మా రావు, భావిశెట్టి శ్రీనివాసరావు, వేవిన నాగరాజు, ముద్దాన శంకర్, పోతిన అదిత్, నాగోతి సాయి, బొల్లి నీలం తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రి ఫ్రెండ్ సర్కిల్ అధ్వర్యంలో "మకర జ్యోతి"



విజయవాడ, (జనస్వరం): ఇంద్రకీలాద్రి ఫ్రెండ్ సర్కిల్ పిల్ల. శివ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ బొమ్మ సెంటర్ రాజా హై స్కూల్ దగ్గర అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మకర జ్యోతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియో జకవర్గ ఇంఛార్జ్ పోతిన వెంకట మహేష్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించి జ్యోతి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది పిళ్ళా. శ్రీనివాస్, బత్తుల వెంకటేష్, పోలవరపు దుర్గారావు (పెద్దోడు), రెడ్డిపల్లి గంగాధర్, ఏలూరు శరత్, పండు తదితరులు పాల్గొన్నారు.

## శెట్టూరు మండలం జనసైనికుల ఆత్మీయ సమావేశం

అనంతపురం (జనస్వరం) : కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం కన్వీనర్ లేపాక్షి ఈరన్న అధ్యక్షతన జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ బలోపేతం గురించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసేన ఏ విధంగా కృషి చేయాలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన జిల్లా కార్యదర్శి లక్ష్మీనరసయ్య మరియు సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్‌లు జనసైనికులకు తెలియజేయడం జరిగింది. అతి త్వరలోనే మండల కమిటీలు, గ్రామ కమిటీలు ఏర్పాటుకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునివ్వడం జరిగింది. త్వరలోనే కమిటీలు ఏర్పాటు కూడా ఉందని తెలియజేశారు. సిద్ధాంతాలు నచ్చిన వ్యక్తులకు జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారిని ప్రోత్సహిస్తూ జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం మండల కన్వీనర్ షేక్ మొహిద్దీన్, తదితర జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా జనసేన పార్టీ ధార్మిక సేవా మండలి సభ్యులు నారంశెట్టి కుర్మా రావు జన్మదిన వేడుకలు




విజయవాడ, (జనస్వరం) : జనసేన పార్టీ ధార్మిక సేవా మండలి సభ్యులు నారంశెట్టి కూర్మా రావు జన్మదినం సందర్భంగా గురువారం నిర్వహించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జ్, టౌన్ కమిటీ అధ్యక్షులు పోతిన మహేష్ చేతుల మీదగా కోమల విలాస్ సెంటర్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. గురువు మధన్ కుమార్, వల్లంశెట్టి రాజు, అల మురి సాంబ, నల్లబెల్లి కనక రావు, పులిచేరి రమేష్, రాజు నాయుడు, పండు, జనసైనికులు పాల్గొన్నారు.

# అనాధలకు అండగా, జనసేనపార్టీకి తోడుగా : బ్రహ్మాస్త్రం నాగు




**విశాఖపట్నం (జనస్వరం) :** గాజువాకలో అనాధలకు అండగా ఉంటూ వారి ఆకలిని తీరుస్తూ, సమాజంలో మంచి మార్పు కోసం జనసేన పార్టీకి తోడుగా రేపాక నాగేశ్వరరావు తన సేవలను అందిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే విజయనగరంలో గరివిడి గ్రామంలో జన్మించారు. వృత్తిరీత్యా గాజువాకకు 1998 సం.లో వలస వచ్చారు. ఒక సగటు మనిషి రాజకీయాలు పట్టించుకొనే పరిస్థితి ఉండేది కాదు ఆ రోజుల్లో.. కానీ బ్రహ్మాస్త్రం నాగు ఆరోజుల్లోనే రాజకీయాల మీద మమకారంతో రాజకీయ విశ్లేషణలు చేస్తుండేవారు. అవినీతి వ్యధలను అంతం చేయాలని నిత్యం పరితపించేవారు. తనకున్న ఆలోచనలను పేపరు మీద కలం పెట్టి తన గళాన్ని వినిపించసాగారు. అలా 2014 సం.లో "నాగాస్త్రం" అనే పుస్తకాన్ని 120 పేజీలతో రచించాడు. 58000 కాపీలు ప్రింట్ చేయించి ఉచితంగా సామాన్య ప్రజలకు పంచి పెట్టారు. ప్రజలలో రాజకీయ అసమానతల్ని తొలగించేలా, సామాజిక బాధ్యతల్ని పెంచేలా నిత్యం ప్రజలలో తిరుగుతూ అవగాహన కల్పించేవారు. యువతకు రాజకీయం అర్థమయ్యేలా, సామాన్యులు సైతం సమాజం పట్ల అవగాహన కల్పించుకునేలా 2021 సం.లో "బ్రహ్మాస్త్రం" అనే పుస్తకాన్ని రచించి 7000 కాపీలను ప్రజలకు ఉచితంగా పంచిపెట్టారు. చదువు అందరికి అండాలనే ఉద్దేశ్యంతోనే పుస్తకాలను ఉచితంగా పంచేవారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలిపేలా క్యాలెండర్లను సామాన్య ప్రజలకు అందించారు. తనలాంటి ఆలోచనలు కలిగిన వ్యక్తి సమాజం మీద బాధ్యతతో జనసేన పార్టీని స్థాపించిన పవన్ కళ్యాణ్‌కి దాసోహం అయ్యారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను నిత్యం ప్రజల్లోకి తీసుకెళ్ళేవారు. ప్రజలకు దగ్గర అవుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని సామాన్య ప్రజలకు అవగాహన కల్పించేవారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేసేవారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ తరుపున పోటీ చేయాలని ధృఢ సంకల్పించుకున్నారు. అయితే చివరి నిమిషంలో ఆ స్థానంలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారు పోటీ చేస్తున్నారని తెలుసుకొని విరమించుకున్నారు. స్వంత ఖర్చులతో పవన్ కళ్యాణ్ గారి గెలుపు కోసం కృషి చేశారు. జనసేన మ్యానిఫెస్టోను 7000 ప్రింట్లు తీయించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కళ్యాణ్ ఓడిపోయారని బాధపడినా తిరిగి తేరుకొని ప్రజలలో నేటి వరకూ జనసేన భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్నారు. సామాన్య ప్రజలకు జనసేన సిద్ధాంతాలని తెలియజేస్తూ ప్రజలలో బలంగా ఉండేలా త్రినేత్రం టీం, బ్రహ్మాస్త్రం టీం, సుభాష్ చంద్ర భోష్ టీం ఇలా పలు రకాల టీంలను నిర్వహిస్తున్నారు. 2024 ఎన్నికల్లో జనసేన పార్టీ అధికార లక్ష్యంగా జనసేనని విస్తృత ప్రచారం చేస్తున్నారు. తాను చిన్నప్పటి నుండి అనాధ పిల్లల బాధలను అనుభవించానని, అందుకే వారి కోసం ఏదైనా చేయాలని నిరంతరం తపిస్తుంటానని అన్నారు. గాజువాకలోని అనాధ ఆశ్రమాలకు బ్రహ్మాస్త్రం కిట్టు పేరుతో 15 రకాల వస్తువులను అందజేస్తున్నారు. ఈ కార్యక్రమాలు అన్నీ తన స్నేహితులు, శ్రేయోభిలాషులు అందించే ఆర్థిక సహకారంతో చేస్తున్నానని అన్నారు. ఇప్పటిదాకా 168 అనాధాలకు బ్రహ్మాస్త్రం కిట్లను అందించారు. బ్రహ్మాస్త్రం నాగు ఇలా పలురకాల సేవలను అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు.

## పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి రంగోలి పోటీలు

### విజేతలకు బహుమతులు అందించిన పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి

**పిఠాపురం, (జనస్వరం) :** తూర్పుగోదావరి జిల్లా గొల్లప్రోలు పట్టణంలో సంక్రాంతి పండుగలు సంతోషాన్ని ఇవ్వటమే కాకుండా ఆధ్యాత్మికతను ప్రబోధిస్తాయి అని పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి పేర్కొన్నారు. గొల్లప్రోలు పట్టణం జనసైనికుల ఆధ్వర్యంలో రంగవల్లులు ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ శేషుకుమారి మాట్లాడుతూ ముందుగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కి జిల్లా అధ్యక్షుల కందుల దుర్గేష్ వారి జన సైనికులకు నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ సంక్రాంతి పండగ ధనుర్మాసం నెల రోజులను ముగ్గుల మాసంగా పిలుస్తూ.. ప్రతి ఇంటా ముగ్గులతో అలంకరిస్తారన్నారు. అలాగే ఈ సంక్రాంతి అన్నది ప్రతి ఒక్కరికి ఆదర్శమైన పండగ. అలాగే ఇప్పుడున్న పరిస్థితిని బట్టి ఒమైక్రాన్ కోవిడ్ తీవ్రత పెరుగుతోందని కావున ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించి, శానిటైజర్ చేసుకుని తగిన జాగ్రత్తలు తీసుకుని ఈ పండగ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంతున్నానని తెలియజేశారు. అనంతరం ముగ్గులు పోటీలో పాల్గొన్న ఆడపడుచుల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కీర్తి చంటి, వినుకొండ అమ్మాజీ, సిహెచ్ శిరీష, జనసేన పార్టీ గొల్లప్రోలు మండలం అధ్యక్షులు అమరది వల్లి రామకృష్ణ, పుణ్యంమంత్రుల సూర్యనారాయణ మూర్తి, యాంద్రపు శ్రీనివాస్, మేళం బాబి, సి.హెచ్ నవీన్, జై.వరలక్ష్మి, జై.చక్ర వేణి, యూ.శ్రీ లక్ష్మి వి.సూర్యకాంతం, వీరసత్య, నాగమణి, సాయి, సత్య, రాధా, శివ, చక్కవని, జ్యోతి శివ దుర్గ, ఆదిలక్ష్మి, దేవి, దుర్గా, శ్రీ లక్ష్మి, వాణి, వీర వెంకట లక్ష్మి, రాధ, వీరలక్ష్మి, పూర్ణ శ్రీ, బాబి, కగాయలత, బి నాగమణి, నవ్య, మౌనిక, వీరకుమారి, మహాలక్ష్మి, ప్రదీప్,శివ రెడ్డి, జనసైనికులు నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్డు వేయించిన జనసేన ఎంపీటీసీ విక్రమ్

**శ్రీకాకుళం (జనస్వరం) :** ఆముదాలవలస నియోజకవర్గం, సింగన్నపాలెం గ్రామం వద్ద జనసేన నాయకులు కిలోమీటర్ వరకూ గుంతలు పడిన రోడ్డును మరమ్మత్తులు చేయించారు. జనసేన ఎంపీటీసీగా గెలిచిన విక్రమ్ 30 వేలు రూపాయలు పెట్టి సొంత నిధులతో రోడ్లును మరమ్మతులు చేశారు. ఆయన మాట్లాడుతూ గెలిపించిన ఈ గ్రామానికి నేను ఎప్పుడు అండగా ఉంటానానిన్నారు. అలానే ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి నేను విజయం సాధించడానికి కారణం కొత్తకోట నాగేంద్ర, కోరుకొండా మల్లేశ్వరావు, ఈ కార్యక్రమానికి ముఖ్య కారణమైన కొల్ల జైరాం, తులగాపు మౌళి, తిరుపతి, నరేష్, సంగం, సంతోష్, మరియు సింగన్నపాలెం గ్రామ యువతకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రతి వాహనదారులకి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పి ప్రభుత్వ తప్పొప్పులను వివరిస్తూ రోడ్డు జాగ్రత్తలు గూర్చి చెప్పారు. స్థానిక అధికారును పూర్తి రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు.

## జనసేన పార్టీలోకి చేరికలు

**అనంతపురం (జనస్వరం) :** కళ్యాణదుర్గం పట్టణంలో జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చిన గూబనపల్లి గ్రామం యువకులను కళ్యాణదుర్గం మండల అధ్యక్షుడు షేక్ మొహిద్దీన్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. షేక్ మొహిద్దీన్ మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మీనరసయ్య, సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్ తదితర జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## "మిత్రమా! మేలుకో" "ఒక్క భారతీయుడి కలం" పుస్తకం ఆవిష్కరణ



**గుంతకల్లు, (జనస్వరం) :** నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ యువ నాయకులు టీ. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గుంతకల్లు యువ రచయిత "మనం ఫర్ మార్పు" వ్యవస్థాపకులు "శ్రీ హర్ష వర్ధన్" వ్రాసిన "మిత్రమా! మేలుకో" "ఒక్క భారతీయుడి కలం" అన్నే పుస్తకానికి ఆవిష్కరించిన జనసేన పార్టీ యువ నాయకులు టీ. విజయ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ యువతను ఆలోచింప చేసే విధంగా పుస్తకాన్ని రచించిన శ్రీ హర్ష వర్ధన్ ని టీ. విజయ్ కుమార్ అభినందించారు. అనంతరం యువ రచయితను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి
వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..
phone pe / google pay
UPI id : janaswaram@ybl